WWW.EPAPER.MAHADAILY.COM

# మహా పత్రిక

ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం

13-1-2025



## సంక్రాంతి సంబరాలు ప్రారంభం

సంక్రాంతి పండుగ సందడి అశ్వారావుపేట మండలంలో హుషారుగా ప్రారంభమైంది. ప్రతి ఇంటిలోనూ పండుగ వాతావరణం ఉరకలేస్తోంది





## విద్యార్థి ఉద్యమ యోధుడు ఉపేందర్

తీహార్ జైలు గోడలపై ఖమ్మం యువనేత చరిత్ర

ఖమ్మం నుంచి ఢిల్లీ వరకు ఉపేందర్ విజయం 06



## వివేకానందుని జీవితం నేటి తరానికి ఆదర్శం

నిరుపేదలందరికీ సంక్షేమ పథకాలు అందిస్తాం

రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల 02



# భూ వివాదాల పరిష్కారానికి కృషి

- రెవెన్యూ, అటవీ భూముల సరిహద్దు వివాదాల పరిష్కారానికి చర్యలు
- ప్రభుత్వ భూములలో మైనింగ్ పట్ల నివేదిక అందించాలి
- నూతన చట్టానికి రూపొందించే రూల్స్ పై సలహాలు అందించాలి
- మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి

రెవెన్యూ, అటవీ భూ వివాదాల పరిష్కారానికి కార్యాచరణ చేపట్టాలని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఖమ్మంలోని తన క్యాంప్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, రెవెన్యూ, అటవీ శాఖ అధికారులతో రెవెన్యూ , అటవీభూములలో ఉన్న సమస్యల పరిష్కారం, రెవెన్యూ ప్రైవేట్ వ్యక్తుల మధ్య ఉన్న భూ వివాదాల పై సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... ప్రభుత్వం పంపిణీ చేసిన అసైన్మెంట్ పట్టాలలో గత 40 సంవత్సరాలుగా క్షేత్ర స్థాయిలో రైతులు సాగు చేస్తున్నారని, రైతులకు ఉన్న భూ సమస్యలు రెవెన్యూ, అటవీ అధికారులు సమన్వయంతో పని చేసి పరిష్కరించాలని అన్నారు.

ఖమ్మం , మహా

02



# భూ వివాదాల పరిష్కారానికి కృషి



**ఖమ్మం , జనవరి 12, మహా:** రెవెన్యూ, అటవీ భూ వివాదాల పరిష్కారానికి కార్యాచరణ చేపట్టాలని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఖమ్మంలోని తన క్యాంప్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, రెవెన్యూ, అటవీ శాఖ అధికారులతో రెవెన్యూ , అటవీభూములలో ఉన్న సమస్యల పరిష్కారం, రెవెన్యూ ప్రైవేట్ వ్యక్తుల మధ్య ఉన్న భూ వివాదాల పై సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... ప్రభుత్వం పంపిణీ చేసిన అసైన్మెంట్ పట్టాలలో గత 40 సంవత్సరాలుగా క్షేత్ర స్థాయిలో రైతులు సాగు చేస్తున్నారని, రైతులకు ఉన్న భూ సమస్యలు రెవెన్యూ, అటవీ అధికారులు సమన్వయంతో పని చేసి పరిష్కరించాలని అన్నారు. భూముల సర్వే కోసం అవసరమైతే అధునాతన సామాగ్రిని సైతం అందుబాటులోకి తెస్తామని మంత్రి అన్నారు. జిల్లాలోని ప్రతి నియోజక వర్గంలో ఒక గ్రామాన్ని ముందస్తుగా పైలెట్ క్రింద ఎంపిక చేసుకుని అక్కడ రెవెన్యూ, అటవీ సమస్యల భూ వివాదాల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని మంత్రి అన్నారు. అటవీ భూములకు సంబంధించి సరిహద్దు వద్ద అధునాతన పరికరాలతో సర్వే చేపట్టి పక్కాగా నమోదు చేయాలని అన్నారు. జిల్లాలో 15 సర్వే నెంబర్ లలో 1500 ఎకరాలు రెవెన్యూ, అటవీ భూముల బౌండరీ సమస్య ఉందని, దీనిని సర్వే ద్వారా పరిష్కారం కోసం చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లాలో ముందుగా ఒకే దగ్గర ఉన్న సర్వే నెంబర్ లలో సర్వే చేయాలని అన్నారు. విదేశాలలో ఉన్న వ్యక్తులు కూడా తమకు భూమి ఉందని చెబుతున్నారని, అధికారులు క్షేత్ర స్థాయిలో పరిశీలించి భూములు ఎవరి దగ్గర ఉన్నాయి వంటి వివరాలను పక్కాగా సేకరించాలని అన్నారు. ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ భూముల ఆక్రమణలపై నివేదిక అందించాలని అన్నారు. జిల్లాలో మైనింగ్ క్వారి కోసం రెవెన్యూ భూములు ఎక్కడ కేటాయించారు, ప్రభుత్వానికి వస్తున్న ఆదాయం వంటి అంశాలపై నివేదిక పరిశీలించాలని మంత్రి జిల్లా కలెక్టర్ కు సూచించారు. అధికారికంగా ఇచ్చిన మైనింగ్ అనుమతుల కంటే క్షేత్ర స్థాయిలో అదనంగా అక్రమంగా నడుస్తున్నాయని, వీటిని పరిశీలించి చర్యలు తీసుకోవాలని, క్వారీల ద్వారా ప్రభుత్వానికి వచ్చే ఆదాయం నష్టపరిచే వారిపై చర్యలు తీసుకోవాలని మంత్రి అన్నారు. సమీక్ష లో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ.... జిల్లాలో దాదాపు లక్షన్నర ఎకరాల అటవీ భూమి ఉందని, వీటిలో కొన్ని సర్వేల్లో సమస్యలు ఉన్నాయని తెలుపుతూ ప్రాంతాలవారీగా, సర్వే వారీగా ఉన్న సమస్యలను మంత్రి దృష్టికి తీసుకొని వచ్చారు. రెవెన్యూ, అటవీ అధికారులు సమన్వయంతో సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని కలెక్టర్ అన్నారు. ఈ సమావేశంలో జిల్లా అటవీ అధికారి సిద్ధార్థ్ విక్రమ్ సింగ్, ఆర్డీవో లు, నరసింహారావు, రాజేందర్, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, అర్బన్, రూరల్ తహసీల్దార్లు రవికుమార్, రాంప్రసాద్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## సంక్రాంతి సంబరాలు ప్రారంభం

**అశ్వారావుపేట, జనవరి 12, మహా:** సంక్రాంతి పండుగ సందడి అశ్వారావుపేట మండలంలో హుషారుగా ప్రారంభమైంది. ప్రతి ఇంటిలోనూ పండుగ వాతావరణం ఉరకలేస్తోంది. పండుగ అంటే ముందుగా గుర్తుకు వచ్చేవి పిండివంటలు, కొత్త బట్టలు, అందమైన ముగ్గులు. స్థానిక మహిళలు అరిసెలు, జంతికలు, సున్నుండలు వంటి పిండివంటల తయారీలో నిమగ్నమై పండుగ సుగంధాన్ని సృష్టిస్తున్నారు. ఇంటి ముందు వాకిళ్లు రంగురంగుల ముగ్గులతో కళాత్మకంగా మెరిసిపోతున్నాయి. పేద, ధనిక అనే తేడా లేకుండా ఉన్నదాంట్లోనే పండుగ ఆనందంగా జరుపుకోవడానికి సిద్ధమవుతున్నారు. పిల్లలు ఆటలతో సందడి చేస్తుండగా, పెద్దలు పండుగ ఆరాధనల్లో పాల్గొంటున్నారు. సంప్రదాయ దుస్తులలో మహిళలు కనువిందు చేస్తూ పండుగ సంబరాలను మరింత అందంగా మార్చుతున్నారు. సంక్రాంతి అంటే ఆనందం పంచుకోవడం, కుటుంబం, మిత్రులతో కలిసి ఉత్సవాలు జరుపుకోవడం. ఈ పండుగ మన సంప్రదాయాలకు నిదర్శనం. మన ఉత్సాహాన్ని కొత్త తరాలకు కూడా అందించాలి, అని స్థానికులు పేర్కొన్నారు. అశ్వారావుపేట ప్రజలు పండుగ సంబరాలను మరింత వైభవంగా జరుపుతూ, ఆనందోత్సాహాలతో కొత్త ఏడాదికి స్వాగతం పలుకుతున్నారు.

# ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం మున్సిపాలిటీ పేదలకు వర్తింపచేయాలి



**వైరా,జనవరి12, మహా:** మున్సిపాలిటీ పరిధిలో ఉన్న పేదలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీలో పేదలకు వర్తించే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కింద సంవత్సరానికి 12 వేల రూపాయలు వర్తింపచేయాలని సిపిఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం, సిపిఐ (ఎం) జిల్లా కమిటీ సభ్యులు సుంకర సుధాకర్ సిపిఐ (ఎం) వైరా పట్టణ కార్యదర్శి చింతనిప్పు చలపతిరావు లు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వైరా మున్సిపాలిటీలో దాదాపు నాలుగు వేల కుటుంబాలు పేదరికంలో ఉన్నారని, రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం వర్తించే అవకాశం లేకుండా ఉందని దీనివల్ల తీవ్ర అన్యాయం జరిగే అవకాశం ఉందిని వారు ఆందోళన వ్యక్తం చేశారు. వైరా మున్సిపాలిటీ మొత్తం కూడా వ్యవసాయ ఆధారిత ప్రాంతం గ్రామీణ ప్రాంతాలతో కూడుకొని ఉందని గ్రామీణ మున్సిపాలిటీ పరిధిలో ఇప్పటికే పేదలకు ఉపాధి హామీ కోల్పోవడంతో తీవ్ర ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం సాధించడం కోసం పేదలంతా కలిసికట్టుగా పోరాటాలకు సిద్ధం కావాలని వారు కోరారు.

# ఇలపై విరిసిన సిపిఐ ముగ్గుల పోటీల హరివిల్లులు



**ఖమ్మం రూరల్, జనవరి 12, మహా :** ఖమ్మం రూరల్ మండలంలోని వరంగల్ క్రాస్ రోడ్డులోని మారుతి నగర్ లో భారత కమ్యూనిస్టు (సి.పి.ఐ) పార్టీ, దండి భాస్కర్ మెమోరియల్ ట్రస్ట్, అఖిలభారత యువజన సమాఖ్య( ఏఐవైఎఫ్) , మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకుని ఆదివారం నిర్వహించిన ముగ్గుల పోటీలు తెలంగాణ సాంస్కృతి ..సాంప్రదాయాలను ప్రతిభంభింప చేశాయి. దీనికి ఖమ్మం రూరల్ ఎస్ హెచ్ ఓ ముష్క రాజు ముఖ్యఅతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం స్వయంగా ముగ్గులను పరిశీలించి, ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడారు... దండి భాస్కర్ మెమోరియల్ ట్రస్ట్ సౌజన్యంతో ఇంత పెద్ద ఎత్తున మహిళలను సమీకరించి ముగ్గుల పోటీలను ఏర్పాటుచేసిన నిర్వాహకులను అభినందించారు. సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ మాట్లాడుతూ... మహిళల్లోని సృజనాత్మకతను వెలికి తీసేందుకు అమరజీవి కామ్రేడ్ భాస్కర్ ముగ్గుల పోటీలకు 29 సంవత్సరాల క్రితం శ్రీకారం చుట్టారన్నారు. నాటి నుంచి మహిళా మణులు పెద్ద ఎత్తున హాజరవుతూ విజయవంతం చేయడం ఎంతో సంతోషదాయకంగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మిడకంటి చిన్న వెంకటరెడ్డి, జిల్లా సమితి సభ్యులు చెరుకుపల్లి భాస్కర్, ఐ ఏ ఎల్ జాతీయ సమితి సభ్యులు ఓరుగంటి శేషగిరి, వరంగల్ క్రాస్ రోడ్ గ్రామ శాఖ కార్యదర్శి వెంపటి సురేందర్, గ్రామ నాయకులు దండి రంగారావు, అక్కినపల్లి కరుణాచారి పాల్గొన్నారు.

# సమయాన్ని సద్వినియోగం చేసుకున్నవారే విజేతలు

**బోనకల్, జనవరి 12, మహా:** అప్పుల అప్పారావుకైనా ఆర్థిక కుబేరుడుకైనా రోజుకు 24 గంటలు మాత్రమే ఉంటుందని పల్లెప్రపంచం ఫౌండేషన్ అధ్యక్షులు పల్లా కొండలరావు తెలిపారు. స్థానిక సిపిఎం కార్యాలయంలో టైం మేనేజ్మెంట్ అనే అంశంపై స్టడీ సర్కిల్ కన్వీనర్ తెల్లాకుల శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన సెమినార్ లో పల్లా కొండలరావు ప్రసంగిస్తూ ఎంత డబ్బు వెచ్చించినా ఒక్క క్షణాన్ని కూడా ఎవరూ కొనలేరన్నారు. టైంని ఎవరూ మేనేజ్ చేయలేరన్నారు. ఉన్న సమయంలో తమ పనులను చక్కదిద్దుకోవడమే టైం మేనేజ్మెంట్ అవుతుందన్నారు. ప్రతి రోజూ చెత్త పనులు మానేయడం, చేస్తున్న మంచి పనులలో మెరుగుదల సాధించడం ద్వారా మిగిలే సమయాన్ని కొత్త మంచి పనులు నేర్చుకోవడం కోసం కేటాయించాలన్నారు. ప్రకృతిని కాపాడుకోవడం, ప్రజల్లో చైతన్యం, ఐకమత్యం పెంచడం, ప్రజల అవసరాలకు అనుగుణంగా ఉత్పత్తిని చేసే పనులు మంచి పనులు అవుతాయన్నారు. ఈర్ష్య, ద్వేషం, అసూయ, అవసరాలకు మించి డబ్బు కోసం ప్రాకులాడడం, లాభాల కోసం ప్రకృతిని విధ్వంసం చేయడం చెడ్డ పనులు అవుతాయన్నారు. నిన్నటి నీతో నేటి నిన్ను పోల్చుకుంటూ వ్యక్తిగతంగా, ఆర్థికంగా, కుటుంబ పరంగా, సమాజపరంగా, ప్రకృతి పరంగా చైతన్యంతో బాధ్యతగా ప్రవర్తించేలా ఎదగాలన్నారు.




# నేడే ముహూర్తం

కూసుమంచిలో నేడు ఇందిరమ్మ మోడల్ ఇళ్ళు పారంభం..

ప్రారంభించనున్న రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి

30రోజులలో ఇళ్ళు నిర్మాణం పూర్తి

ఇంటిని పరిశీలించిన కాంగ్రెస్ నేతలు

నియోజకవర్గానికి 3500 ఇండ్ల చొప్పున మంజూరు

## నేడు ప్రారంభం కానున్న మోడల్ ఇళ్ళు..

ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలు లో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా నియోజకవర్గ కేంద్రంలో నిర్మాణం చేస్తున్న మోడల్ ఇండ్లను సంక్రాంతి పండుగ రోజున ప్రారంభించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈమేరకు రాష్ట్రంలో మొదటిగా పాలేరు నియోజకవర్గ కేంద్రంలోని కూసుమంచి లో నూతనంగా నిర్మాణం చేస్తున్న మోడల్ ఇంటిని రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రారంభించనున్నారు. అనంతరం పూర్తి స్థాయిలో జెండా ఊపి రాష్ట్ర వ్యాప్తంగా ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రారంభించనున్నారు.

## ఏర్పాట్లను పరిశీలించిన కాంగ్రెస్ నాయకులు

కూసుమంచి మండల కేంద్రంలో ఇందిరమ్మ నమూనా ఇంటిని సోమవారం మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రారంభిస్తుండగా, అక్కడ భారీగా ఏర్పాట్లు చేశారు. ఈ ఏర్పాట్లను కాంగ్రెస్ పార్టీ నాయకులు పరిశీలించారు. ఖమ్మం, కూసుమంచి క్యాంప్ కార్యాలయ ఇంచార్జులు తుంబురు దయాకర్ రెడ్డి, భీమిరెడ్డి శ్రీనివాసరెడ్డి, నాయకులు జొన్నలగడ్డ రవికుమార్, బి.సుధాకర్ రెడ్డి, పెండ్ర అంజయ్య, కంచర్ల జీవన్ రెడ్డి, ఎంపి అహ్మద్ అలీ, అర్వపల్లి జనార్ధన్ గౌడ్, విష్ణు, మొక్క ఉపేందర్, కొండా శ్రీనివాస్ రావు, బానోతు బాసు నాయక్, మంచానాయక్, నాగయ్య, శేఖర్ రెడ్డి మోడల్ ఇంటిని పరిశీలించారు.

**పాలేరు, జనవరి 12,మహా:** ఒక ఇళ్ళు కట్టాలంటే సుమారు ఆరు నెలల సమయం పడుతుంది.. కనీసం ఐదు నెలల సమయమైన పడుతుంది.. కానీ ఇందిరమ్మ ఇళ్ళ పథకంలో భాగంగా నమూనా ఇంటిని నెల రోజులో పూర్తి చేసి రికార్డు సృష్టించారు. 25ఐ26 అడుగుల ఖాళీ స్థలంలో 22ఐ18 అడుగుల విస్తీర్ణంతో ఇంటిని నిర్మాణం చేయడం గమనర్హం.

ఇంత తక్కువ సమయంలో నిర్మాణం చేసిన ఇంటిని తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ, గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఉదయం 8గంటలకు ప్రారంభించనున్నారు. అందుకు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏర్పాట్లు పూర్తి చేయగా, ఖమ్మం క్యాంప్ కార్యాలయ ఇంచార్జ తుంబురు దయాకర్ రెడ్డి, కూసుమంచి క్యాంప్ కార్యాలయ ఇంచార్జ భీమిరెడ్డి శ్రీనివాసరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆదివారం ఏర్పాట్లను పరిశీలించారు. పూర్తి వివరాల్లోకి వెళ్తే తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకం గణతంత్ర దినోత్సవ రోజు నుంచి అమలు అవుతున్న రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఇటీవలే మీడియా సమావేశంలో




తెలిపారు. మొదటి విడత రాష్ట్ర వ్యాప్తంగా 4లక్షలకు పైగా ఇండ్లను మంజూరు చేసిన ప్రభుత్వం, అందుకు సంబంధించిన ప్రక్రియను రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభించింది. అట్టి ఇందిరమ్మ ఇండ్ల నమూనాను గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆవిష్కరించారు. అందులో భాగంగానే నియోజకవర్గానికి 3500 ఇండ్ల చొప్పున మంజూరు చేసిన ప్రభుత్వం, ఆ ఇండ్ల నిర్మాణానికి మోడల్ ఇంటిని నిర్మాణం చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈమేరకు ప్రతి నియోజకవర్గానికి ఒక మోడల్ ఇంటిని నిర్మాణం చేసిందేందుకు నిధులు మంజూరు చేయగా, మొదటి ఇంటిని గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న పాలేరు నియోజకవర్గంలోని కూసుమంచి మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం ఆవరణంలో గత నెల 13న మోడల్ ఇంటి నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అతి త్వరగా మోడల్ ఇంటిని పూర్తి చేయాలని మంత్రి పొంగులేటి అధికారులకు ఆదేశించారు. దీంతో నెల రోజుల వ్యవధిలోనే రూ. 5లక్షల వ్యయంతో నిర్మాణం చేయడం గమనర్హం. కాంగ్రెస్ పార్టీ నాయకులు కంచర్ల జీవన్ రెడ్డి ఈ ఇందిరమ్మ మోడల్ ఇంటిని నిర్మాణం చేస్తుండగా ఆ నిర్మాణ పనులను క్యాంప్ కార్యాలయ ఇంచార్జ్ లు తుంబురు దయాకర్ రెడ్డి, భీమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి పర్యవేక్షణ చేశారు. పది రోజుల్లోనే పనులు పూర్తి చేస్తామని జీవన్ రెడ్డి చెబుతున్నారు.

మహా పత్రిక
ANN తెలుగు



# ఆశావాహుల్లో పంచాయతీ ఎన్నికల అలజడి

**నేలకొండపల్లి, జనవరి 12 మహా:** రానున్న పంచాయతీ, సమస్థా గత ఎన్నికలకు ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేస్తున్న తరుణంలో ఎన్నికల్లో నిలిచే ఆశావాహుల్లో అలజడి మొదలైంది. ఎన్నికల కసరత్తు లో భాగంగా ఇప్పటికే వార్డు, గ్రామ పంచాయతీ ఓటర్ల జాబితా విడుదల కావడంతో గ్రామాలలో ఒకసారిగా ఎన్నికల వాతావరణం వేడెక్కుతుంది. ఎన్నికలు ఎప్పుడు నిర్వహించిన బరిలో నిలిచేందుకు ఆశావాహులు సిద్ధమవుతున్నారు. ఓటర్ల జాబితాను పరిశీలించిన ఆశవాహులు రిజర్వేషన్లపై సామాజిక వర్గాలపై ప్రలోభాల కార్యక్రమం మొదలు పెట్టినట్లు సమాచారం. స్థానిక ఎన్నికలు పార్టీలకు అతీతంగా జరుగుతాయి. అయినప్పటికీ రూలింగ్ పార్టీలో ఉన్న నాయకులు గ్రామాలలో పార్టీ మద్దతు తమకే ఉంటుందన్న సమాచారంతో ఇప్పటికే ప్రచారం మొదలు పెట్టుకుంటున్నారు.

### రిజర్వేషన్లపై ఉత్కంఠ..

స్థానిక ఎన్నికలను జనవరి నెల చివారి లోపు లేదా ఫిబ్రవరి మొదటి వారం లోగా నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్లు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఇటీవల వ్యాఖ్యానించారు. ప్రభుత్వం ఇప్పటికే దీనిపైన కుల గణన సర్వే కార్యక్రమాలు నిర్వహిస్తుండడంతో సర్వేల ఆధారంగా బీసీ రిజర్వేషన్లు నిర్ణయించనున్నది. దీంతో పంచాయతీ ఎన్నికలపై బీసీల ఆశావాహులకు రిజర్వేషన్లపై ఉత్కంఠ నెలకొంది.

### అధికార పార్టీలోనే ఆశావాహుల జోరు..

స్థానిక ఎన్నికలకు పోటీలో నిలిచేందుకు అధికార పార్టీకి చెందిన నాయకుల మధ్యనే పోటీ జోరుగా ఉన్నట్లు సమాచారం. దీనికి సంబంధించి ఎవరికి వారే ప్రయత్నాలు చేసుకుంటున్నారు. గతంలో నిర్వహించిన ఎన్నికల్లో అధికార పార్టీలో ఉన్న నాయకులే 90% స్థానిక ఎన్నికల గెలుపొందారు. దీంతో అధికార పార్టీలో ఉన్న నాయకులు స్థానిక ఎమ్మెల్యే మద్దతు కోసం ఎవరికి వారే ప్రయత్నాలు ముమ్మరంగా చేస్తున్నారు.

### ప్రజల్లోకి ఆశావాహులు..

ఎన్నికల బరిలో నిల్వాలనుకున్న ఆశావాహులు ఇప్పటి నుండే ప్రజలను ఆకర్షించే పనిలో పడుతున్నారు. గ్రామాల్లో జరిగే చిన్న,చితక శుభా, ఆశుభ కార్యాక్రమంలో పాల్గొంటు ప్రజల మధ్యనే ఉంటూ ప్రజల మద్దతు సంపాదించే దిశగా చర్యలు చేపడుతున్నారు. ప్రజల్లో పేరు ఉన్న తాజా, మాజీ నాయకులు ప్రజల మద్దతును సంపాదించే విధంగా చర్యలు చేపట్టగా, రూలింగ్ ప్రభుత్వంలో ఉన్న నాయకులు తమనుగెలిపిస్తేనే ప్రజలకు పనులు జరుగుతాయన్న ఆశలతో ప్రజల్లోకి వెళ్తున్నారు.

## నూతన పెట్రోల్ బంక్ ప్రారంభోత్సవంలో పాల్గొననున్న భట్టి విక్రమార్క

**బోనకల్, జనవరి 12, మహా:** మండల పరిధిలో బ్రాహ్మణపల్లి వద్ద నూతనంగా నిర్మించిన పరుచూరి పెట్రోల్ బంకును సోమవారం తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు మల్లు భట్టి విక్రమార్క ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించనున్నారని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గాలి దుర్గారావు తెలిపారు. కావున మండల కాంగ్రెస్ నాయకులు , యువజన నాయకులు, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు పాల్గొనాలని పిలుపునిచ్చారు.



## ఖమ్మంలో స్వామి వివేకానంద జయంతి వేడుకలు



**ఖమ్మం సిటి, జనవరి 12, మహా:** స్వామి వివేకానంద జయంతి సందర్భంగా ఖమ్మం ఇల్లందు క్రాస్ రోడ్ వద్ద విగ్రహానికి బిజెపి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా హిందుత్వం, దేశభక్తి, యువత ఆశయాల ప్రాధాన్యతను ప్రస్తావిస్తూ, జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా ప్రతిఒక్కరూ స్వామి వివేకానంద ఆశయాలను సాధించేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు గల్లా సత్యనారాయణ, నెల్లూరు కోటేశ్వరరావు, దొంగల సత్యనారాయణ, శ్యామ్ రాథోడ్, నున్న రవికుమార్, మందా సరస్వతి, ధనియాకుల వెంకటనారాయణ యాదవ్, ఏలూరి నాగేశ్వరరావు, నెల్లూరు కోటేశ్వరరావు, చావా కిరణ్, అనంత్ ఉపేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఏబీవీపీ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి వేడుకలు



**ఖమ్మం సిటి, జనవరి 12, మహా:** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఖమ్మం శాఖ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద 162 వ జయంతి సందర్భంగా ఇల్లందు క్రాస్ రోడ్ లో ఉన్న స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలవేసి మాట్లాడారు . యువతకు స్ఫూర్తిదాయకం స్వామి వివేకానంద తన అపార మేధస్సుతో దేశ ఖ్యాతిని విశ్వావ్యాప్తం చేసిన మహోన్నత వ్యక్తి . ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చావా ప్రణీత్ , వడ్లమూడి గీతాంజలి , నగర సంఘటన కార్యదర్శి సాయికుమార్ , నగర సంయుక్త కార్యదర్శులు అజయ్ , వీరభద్ర , జోనల్ ఇన్చార్జులు కార్తీక్ , అఖిల్ , పార్థు పాల్గొన్నారు .

## మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బాల సౌజన్య కు శుభాకాంక్షలు



**ఖమ్మం సిటి, జనవరి 12, మహా:** ఖమ్మం జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలుగా రెండవ సారి ఎంపికైన శ్రీమతి దొబ్బల సౌజన్య కి నగర కాంగ్రెస్ పార్టీ ఓబీసీ చైర్మన్ బాణాల లక్ష్మణ్ శుభాకాంక్షలు తెలియ చేసారు.ఆదివారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాల యం కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో జరిగిన కార్యక్రమంలో దొబ్బల సౌజన్య ను శాలువా తో సత్కరించి శు భాకాంక్షలు తెలియ చేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఓబీసీ సెల్ ఉపాధ్యక్షులు గజ్జల వెంకన్న, గజ్జి సూర్యనారాయణ ప్రధాన కార్యదర్శి భమ్మిడి శ్రీనివాస రావు, నగర ఓబీసీ సెల్ ఉపాధ్యక్షులు సంపటం నరసింహారావు, త్రీ టౌన్ బీసీ సెల్ అధ్యక్షులు దేశబోయిన శ్రీశైలం తదితర బీసీ నాయకులు పాల్గొన్నారు.

## కబడ్డీ క్రీడలను ప్రారంభించిన కలకోట సొసైటీ చైర్మన్

**బోనకల్, జనవరి 12, మహా:** అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పది మండలాల స్థాయి క్రికెట్ కబడ్డీ పోటీలను కలకోట సొసైటీ చైర్మన్ కర్నాటి రామకోటేశ్వరరావు ప్రారంభించారు.గత రెండు రోజులుగా మండలంలోని ఆల్లపాడు గ్రామంలో జరుగుతున్న క్రికెట్ కబడ్డీ పోటీలను రెండో రోజు సందర్శించి క్రీడాకారులను ఉద్దేశించి కర్నాటి రామకోటేశ్వరావు మాట్లాడుతూ క్రీడలు మానసిక శారీరక ఉత్సాహానికి ఒత్తిడికి తొలగించి ఆహ్లాదకరమైన శరీర దారుఢ్య నిర్మాణం కొరకు ఉపయోగపడతాయన్నారు. క్రీడాకారులందరికి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజింగ్ కమిటీ చైర్మన్ కందుల పాపారావు బోనకల్ మండల ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు మారుపల్లి ప్రేమ్ కుమార్ ఎస్సీ సెల్ మండల నాయకుడు జట్టెం పుల్లయ్య కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## అస్వస్థతకు గురైన బి.ఆర్.ఎస్ కార్యకర్తను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే సండ్ర



**సత్తుపల్లి, జనవరి 12: మహా:** మండల పరిధిలోని రేజర్ల గ్రామానికి చెందిన బి.ఆర్.ఎస్ పార్టీ కార్యకర్త, రైతు కనుమత రెడ్డి శ్రీనివాస్ రెడ్డి గత కొన్ని రోజుల క్రితం ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు.గమనించిన కుటుంబ సభ్యులు శ్రీనివాస్ రెడ్డిని ఆసుపత్రిలో చేర్చారు. చికిత్స అనంతరం కోలుకొని స్వగ్రామం రేజర్లకు చేరుకున్న శ్రీనివాస్ రెడ్డిని మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య పరామర్శించారు. ఇలాంటి అగత్యాలకు పాల్పడవద్దని రానున్న రోజుల్లో మంచి రోజులు వస్తాయని ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో రేజర్ల గ్రామం కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## భోగి, సంక్రాంతి, కనుమ శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎంపీ నామ



**ఖమ్మం సిటి, జనవరి 12,మహా:** తెలుగు సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా ప్రతీ ఇంటిలో పండుగ సంబరాలు నింపే సంక్రాంతి పర్వదినం సందర్భంగా ఖమ్మం జిల్లా ప్రజలందరికీ బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్షనేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు భోగి, సంక్రాంతి, కనుమ పండుగ శుభాకాంక్షలు తెలిపారు, ప్రతి ఇంటా పచ్చని తోరణాలు, రంగవల్లులు అలంకరించుకుని ప్రజలంతా సంతోషాలు పంచుకోవాలని ఆకాంక్షించారు. పాడిపంటలతో రైతులు ఉల్లాసంగా ఉండాలని, కార్మికులు, ఉద్యోగులు, అన్ని వర్గాల ప్రజలు ఈ పండుగను సుఖసంతోషాలతో జరుపుకుని భోగభాగ్యాలు సంపాదించాలని ఆకాంక్షించారు. సాంప్రదాయ పూజలతో, కుటుంబ సమేతంగా పండుగ వేడుకలు జరుపుకుని ప్రతి ఒక్కరి జీవితాల్లో ఆనందం వెల్లివిరియాలని కోరుకుంటూ నామ తన సంక్రాంతి శుభాకాంక్షలను తెలియజేశారు.



# వివేకానందుని జీవితం ఆదర్శం

## రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల

**సత్తుపల్లి, జనవరి 12, మహా:** వివేకానందుని జీవితం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని, ఆయన చూపిన మార్గంలోనే ఆయన సూక్తులను అనుసరించి నేటి యువత పయనించాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు.సత్తుపల్లి పట్టణ శివారులోని వివేకానంద సెంటర్ ఫర్ ఎక్సలెంట్ భవనాన్ని శనివారం సాయంత్రం మంత్రి తుమ్మల ప్రారంభించారు. అంతకుముందు సత్తుపల్లి మండలం రామ గోవిందాపురం గ్రామంలో రూ.20 లక్షలు వ్యయంతో నిర్మించిన నూతన గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభించిన ఆయన మాట్లాడుతూ%ొ% ఈనెల 26వ తేది నుంచి రాష్ట్ర ప్రభుత్వం మరో 4 సంక్షేమ పథకాలను ప్రారంభిస్తుందని అర్హత గల ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు, పింఛన్, రేషన్ కార్డు, సన్న బియ్యం, పంపిణీకి రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని ఆయన తెలిపారు. రాష్ట్రంలో నిరుపేదలందరికీ సంక్షేమ పథకాలు అందిస్తామని విడతల వారీగా అర్హత గల ప్రతి లబ్ధిదారుడికి సంక్షేమ పథకాలు అంది తీరుతాయని ఆయన తెలిపారు. రామ గోవిందాపురం లో మేలుకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాధికారులకు ఆదేశించారు. అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ మాట్లాడుతూ వివేకానంద ట్రస్ట్ నిర్వహిస్తున్న అనేక సేవా కార్యక్రమాలలో మునుముందు మరింతమందికి మేలు చేకూరేలా కృషిచేయాలని వారి సేవలలో తమ వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అందిస్తామని ఆమె తెలిపారు. అనంతరం ప్రైవేట్ స్కూల్ ఆధ్వర్యంలో మంత్రి తుమ్మల, ఎమ్మెల్యే దంపతులను శాలువతో సన్మానించి జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో చిన్న నాగేశ్వరరావు, ఆర్ ఐ జానిమియ, రామ గోవిందాపురం పంచాయతీ సెక్రటరీ పద్మ, పలువురు ప్రభుత్వ ఉన్నతాధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు మాజీ సర్పంచ్, వార్డ్ మెంబర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు మున్సిపల్ చైర్మన్ కూసం పూడి మహేష్, డాక్టర్ దయానంద్ విజయకుమార్, చల్లగుళ్ళ నరసింహారావు, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నకేశవరావు, ఎండి కమలపాషా, దొడ్డాకుల గోపాల్ రావు, పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, సత్తుపల్లి వివేకానంద కమిటీ సభ్యులు, తుమ్మల అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

### ఉగాది నాటికి ఖమ్మం టు రాజమండ్రి గ్రీన్ ఫీల్డ్ హైవే

గిరిజనుల సొసైటీ భూముల వివాదాన్ని సాధ్యమైనంత త్వరగా గ్రామ సమీక్షంలో సభ నిర్వహించి పరిష్కరించాలని అధికారులకు, సొసైటీ సభ్యులకు ఆయన ఆదేశించారు. అనంతరం సత్తుపల్లి పట్టణ శివారులో వివేకానంద సెంటర్ ఫర్ ఎక్సెన్స్ భవనంలో మంత్రి మాట్లాడుతూ సత్తుపల్లిని మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దామని ఉగాది నాటికి ఖమ్మం టు రాజమండ్రి గ్రీన్ ఫీల్డ్ హైవే ప్రారంభించి సత్తుపల్లి ప్రజల సౌకర్యార్థం ఖమ్మం నుంచి సత్తుపల్లి కి 45 నిమిషాల్లో సత్తుపల్లి కు చేరుకునే విధంగా మార్గం శుభమవుతుందని, సత్తుపల్లి నియోజకవర్గానికి సీతారామ లింక్ కెనాల్ ద్వారా సీతారామ నీరు అందిస్తామని, సత్తుపల్లి బొగ్గు రవాణా తో పాటుగా కొవ్వూరుకు అమరావతికి రైల్వే లైన్ జంక్షన్ ఏర్పాటుతో పాటు ప్యాసింజర్ రైలు నడిపేందుకు ప్రతిపాదనలు పంపినట్లు ఆయన తెలిపారు. తద్వారా సత్తుపల్లి అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని, సత్తుపల్లిలో ఆధ్యాత్మిక కేంద్రంగా తయారు చేస్తామని, అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

## భారత రాజ్యాంగాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత అందరిపైన ఉంది

**ఖమ్మం సిటి, జనవరి 12,మహా:** స్వేచ్ఛ సమానత్వం సౌభ్రాత్రుత్వం ముఖ్యమైన అంశాలుగా భారత రాజ్యాంగం ఏర్పడిందని దాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత భారతీయ పౌరులమైన మన అందరి మీద ఉందని ప్రముఖ పాత్రికేయులు, సామాజిక ఉద్యమకారులు పాశం యాదగిరి అన్నారు స్థానిక పీజీ కళాశాల నందు తెలంగాణ చైతన్య వేదిక ఆధ్వర్యంలో జరిగిన "75 వసంతాల భారత రాజ్యాంగం స్వేచ్ఛ సమానత్వం సవాళ్లు" అనే అంశంపై జరిగిన సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై రాజ్యాంగానికి ముప్పు వాటిల్లినప్పుడల్లా మేధావులు గళం విప్పాలని,సమాజానికి మేధావులు దిక్సూచిగా ఉండాలని, ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలని రాజ్యాంగ నిర్మించడం కోసం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చేసిన శ్రమను మరిచిపోకూడదని రాజకీయ వ్యవస్థలు రాజ్యాంగాన్ని తమకు అనుకూలంగా మార్చే ప్రయత్నాల్ని అడ్డుకోవాలని ఓటు మనకు రాజ్యాంగం కల్పించిన హక్కుని దాని ద్వారా ప్రజల నుదిటి రాతలను మార్చవచ్చని కానీ వ్యాపార వర్గాలు రాజకీయ రంగంలో చేరడం వల్ల చివరికి రాజకీయం వ్యాపారంగా మారిందని కేవలం ధనవంతులు మాత్రమే పోటీ చేయడానికి అర్హులుఅన్న విధంగా మారిందని. అర్హులు చట్టసభల్లో అదిగిడితే సమాజానికి మేలు జరుగుతుందని రాజ్యాంగం పట్ల, ఎన్నికల పట్ల, సమాజం పట్ల, ప్రజలను చైతన్య పరచవలసిన బాధ్యత నేటి యువతరం పైన ఎంతైనా



ఉందని ఆయన అన్నారు. స్త్రీ సమానత్వం కోసం రాజ్యాంగంలో ఎన్నో అంశాలు పొందుపరిచారని వాటిని అమలు పరచాల్సినటువంటి బాధ్యత నేటి ప్రభుత్వాలపైన ఉందని ఆయన తెలిపారు. ఈ సదస్సుకు తెలంగాణ చైతన్య వేదిక కన్వీనర్ ములక సురేష్ అధ్యక్షత వహించగా కాకతీయ యూనివర్సిటీ విశ్రాంత అధ్యాపకులు కూరపాటి వెంకట నారాయణ తెలంగాణ వికాస సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏరోజు శ్రీనివాస్, స్థానిక మహిళా కళాశాల అధ్యాపకురాలు విజయలక్ష్మి, వీరనారి మహిళా సంఘ అధ్యక్షులు ఉపేంద్ర , బిసి ఇంటలెక్చువల్ ఫోరం కన్వీనర్ డాక్టర్ వీరస్వామి, సామాజిక ఉద్యమకారులు గుంతేటి వీరభద్రం గోపగాని శంకర్రావు విజయకుమారి చెరుకుపల్లి నాగేశ్వరరావు, రవి , పగిడిపల్లి వెంకటేశ్వర్లు, శోభన్, జల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా ప్రియాంక గాంధీ జన్మదిన వేడుకలు

**సత్తుపల్లి, జనవరి 12: మహా:** జాతీయ నాయకురాలు ఎం.పీ ప్రియాంక గాంధీ జన్మదిన వేడుకలను సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ క్యాంపు కార్యాలయంలో అట్టహాసంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మట్టా దయానంద్ విజయకుమార్ అభిమానులు కార్యకర్తల సమక్షంలో ఎమ్మెల్యే కేక్ కట్ చేసి ప్రియాంకకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.



## మంత్రి పొంగులేటి కారుకు ప్రమాదం



**ఖమ్మం, జనవరి 12, మహా:** తిరుమలాయపాలెం మండలం సమీపంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రయాణిస్తున్న కారులో అనూహ్యంగా ప్రమాదం చోటు చేసుకుంది. హన్మకొండ నుండి ఖమ్మం క్యాంప్ కార్యాలయం చేరుకునేందుకు రాత్రి 8:45 నిమిషాలకు ప్రయాణం చేస్తున్న సమయంలో, కారుకు సంబంధించిన రెండు టైర్లు ఒక్కసారిగా పేలిపోయాయి. ఈ సంఘటనకు సంబంధించిన ప్రకంపనలు కారును పూర్తిగా అదుపు తప్పేలా చేశాయి. కారులో ఉన్న వారందరి ప్రాణాలు అనిశ్చితిలో ఉండగా, డ్రైవర్ చాకచక్యంతో తక్షణ చర్యలు తీసుకుని, కారును ప్రమాదం లేకుండా ఆపగలిగారు. ప్రమాద తీవ్రత అధికంగా ఉండే అవకాశం ఉన్నా, డ్రైవర్ కూలనైన తీరుతో అందరినీ సురక్షితంగా నిలిపినారు. ప్రమాదం జరిగిన వెంటనే మంత్రికి సంబంధించిన ఎస్కార్ట్ వాహనం ద్వారా ఆయన ఖమ్మం క్యాంప్ కార్యాలయానికి చేరుకున్నారు. ఈ ప్రమాద వార్తతో మంత్రి అనుచరులు, కుటుంబ సభ్యులు దిగ్భ్రాంతికి గురైనప్పటికీ, మంత్రి సురక్షితంగా ఉన్నారని తెలుసుకున్న తర్వాత వారు ఊపిరి పీల్చుకున్నారు. స్థానికులు ప్రమాద స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. పోలీసులు కూడా ఘటనాస్థలిని పరిశీలించి, ప్రమాదానికి కారణాలపై విచారణ ప్రారంభించారు. మంత్రి పొంగులేటి సురక్షితంగా ఉండడంతో ప్రజలు, పార్టీ కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## శాంతినికేతన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో సంక్రాంతి సంబరాలు



**సత్తుపల్లి, జనవరి12: మహా:** పట్టణ పరిధిలోని శాంతినికేతన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ఆవరణలో సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో భాగంగా విద్యార్థులకు ముగ్గుల పోటీలు,గాలిపటం పందేలు నిర్వహించారు. పోటీల్లో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు పాఠశాల చైర్మన్ పాలకొల్లు శ్రీనివాసరావు, కరస్పాండెంట్ ధారా విష్ణు బహుమతి ప్రధానం చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ పాలకొల్లు శ్రీనివాసరావు మాట్లాడుతూ తెలుగుదనం ఉట్టిపడేలా సాంప్రదాయపద్ధంగా మూడు రోజులు జరుపుకునే సంక్రాంతి పండుగ వేడుకలు ముందస్తుగా తమ పాఠశాలలో నిర్వహించడం సంతోషంగా ఉందని. సంక్రాంతి పండుగను ప్రతి ఒక్కరి ఆనందమయంగా జరుపుకోవాలని నూతన సంవత్సరంలో ప్రజలు సుఖశాంతులతో మెలగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అనిల్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యార్థి ఉద్యమ యోధుడు ఉపేందర్

## తీహార్ జైలువరకు ఉద్యమ ప్రస్థానం

**2013లో కెన్నాట్ ప్లేస్ పోలీసు స్టేషన్‌లో కేసు నమోదు..**

**13 ఏళ్ల తర్వాత 11 మందినీ నిర్దోషులుగా తేల్చిన డిల్లి రౌస్ రెవెన్యూ కోర్టు**

**కరుడుగట్టిన క్రిమినల్స్ తో జైలు జీవితం గడిపిన జర్నలిస్టు, ఎస్ఎఫ్ఐ జిల్లా మాజీ కార్యదర్శి ఉపేందర్**



**ఖమ్మం సిటి, జనవరి 12, మహా:** ఖమ్మం జిల్లా విద్యార్థి ఉద్యమ ప్రస్థానం క్షేత్ర స్థాయి నుండి తీహార్ జైలు వరకు జైత్ర యాత్రను కొనసాగింది. 2013లో జాతీయ విద్యా రంగ సమస్యలు, ఉగ్రవాదని వ్యతిరేకంగా, కేరళ ఉమెన్ చాంది సోలార్ విద్యుత్ స్కామ్ పై కేరళ హౌస్, జంతర్ మంతర్ వద్ద జరిగిన ధర్నాకు ఎస్ ఎఫ్ ఐ సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ కమిటీ పిలుపునిచ్చింది. ధర్నా లో ప్రస్తుత ఎంపీ రాజ్య సభ సభ్యులు, ఆనాటి అఖిల భారత అధ్యక్షులు వి శివదాసన్,ఖమ్మం జిల్లా కు చెందిన ప్రస్తుత జర్నలిస్ట్ అప్పటి ఎస్ఎఫ్ఐ ఖమ్మం జిల్లా కార్యదర్శి మందుల ఉపేందర్ మరియు జేఎన్టీయూ విద్యార్థులతో సహా పలువురు 11 మంది అరెస్టు చేసీ కెనాట్ ప్లేస్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసి, తిహార్ జైలుకు తరలించారు.13 ఏళ్ళ సుదీర్ఘ కాలం విచారణ జరిపిన ఢిల్లీ రౌస్ రెవెన్యూ కోర్టు 2025 జనవరి 9 న 11 మంది నీ నిర్దోషులుగా తేల్చి తీర్పు ఇచ్చింది.

### ఖమ్మం జిల్లా నుండి తీహార్ జైలుకి వెళ్ళిన ఏకైక వ్యక్తి ఉపేందర్

ఉమ్మడి ఖమ్మం జిల్లా గార్ల మండలం మారుమూల గ్రామం పిని రెడ్డి గూడెం లో జన్మించి పాఠశాల విద్యను ఖమ్మం బజార్ పాఠశాలలో పూర్తి చేసి ఇంటర్,డిగ్రీ శీలం సిద్ధారెడ్డి కళాశాలలో పూర్తి చేసి కాకతీయ యూనివర్సిటీ ద్వారా పీజీ, బీఈడీ పూర్తి చేశారు. పదో తరగతి పూర్తయ్యాక భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ )చేస్తున్న పోరాటాలకు ఆకర్షితులై 2002 నుండి 2015 వరకు పాఠశాల,కళాశాల, హాస్టల్ విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం పోరాడారు. విద్యార్థి పోరాటంలో భద్రాచలం నుండి ఖమ్మం నగరం లోని అన్ని స్టేషన్లలో దాదాపు 22 కేసుల నమోదు కబడ్డాయి. తీహార్ జైలు కేసుతో సహా ఖమ్మంలో నమోదైన ఏ ఒక్క కేసు కూడా ఉపేందర్ దోషి గా నిర్ధారించలేకపోయాయి. ఖమ్మం జిల్లా చరిత్రలో ఇప్పటివరకు తీహార్ జైల్లో ఈ ఒక్కరు కూడా జైలు జీవితం గడిపినట్టు రికార్డులో లేదు. కానీ విద్యార్థి ఉద్యమం పోరాటంలో ఖమ్మం జిల్లా నుండి 23 రోజులు జైలు జీవితం కారుడగట్టిన క్రిమినల్స్ తో జైలు జీవితం గడిపారు.అనంతరం కండిషన్ బెయిల్ ద్వారా విడుదల అయ్యి నిరంతరాయంగా కోర్టు వాయిదాలకు ఢిల్లీ రౌస్ రెవెన్యూ కోర్టుకు హాజరయ్యారు.హై కోర్టు న్యాయవాది సుభాష్ చంద్రన్, మాజీ %వాఖీ×% కేంద్ర కమిటీ సభ్యులు, న్యాయవాది కృష్ణ ఎల్ ఆర్,40 మంది పోలీసులను , సాక్షుల అభియోగాలను తిప్పికొట్టారు. అప్పటి సిపిఎం పోలిటీబ్యూరో సభ్యులు , సునీల్ చోప్రా బృందాకరత్ ప్రత్యేకంగా అభినంది సత్కరించారు.

### అదిరింది లేదు బెదిరిది లేదు: జర్నలిస్టు ఉపేందర్

ఎస్ఎఫ్ఐ ఇచ్చిన స్ఫూర్తితో అన్యాయాన్ని ప్రశ్నించడం కోసం ఎన్ని కేసులు పెట్టిన, ఏన్ని నిర్బంధాలను ప్రయోగించిన అదిరేది, బెదిరేది లేదన్నారు. ప్రభుత్వాలు మారుతున్న పాలకులు మారుతున్న ప్రజా జీవితాల్లో మార్పులు లేవాన్నారు. సమస్త సమాజ స్థాపన కోసం దోపిడీ లేని సమాజ నిర్మాణం కోసం నిరంతరప్రాయంగా ఏ రంగంలో ఉన్న ప్రశ్నించే తత్వాన్ని వదలబోనున్నారు. మమల్ని తీహార్ జైల్లో ఉన్న ప్రొఫెషనల్ కిల్లర్స్ తో నిర్భయ రేపిస్టులతో సమానంగా ఒకే బ్యారక్ వేయడం కొంతా బాధించిందనీ అన్నారు. జైల్లో భగత్ సింగ్ ,చేగువేరా, లెనిన్ కారల్ మార్క్స్, సుందరయ్యా లాంటి మహనీయులు పుస్తకాలు చదువుతూ మరింత స్ఫూర్తి పొందామని గుర్తు చేశారు.





జర్నలిస్టు ఉపేందర్

